Cell: 9440352036
మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 120 | Friday 11.04.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 120 | శుక్రవారం 11. 04. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

## దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని...

# పర్యవేక్షించాలి :సీఎం



### ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే... భూకేటాయింపులు
### మంత్రి లోకేష్ ప్రతిపాదనకు సీఎం అంగీకారం

**అమరావతి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతముఖ్యమో... ఆ పెట్టుబడులు క్షేత్ర స్థాయిలో కార్యరూపం దాల్చడం కూడా అంతే ముఖ్యం అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనుకున్న సమయానికి ఆయా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించడం అవసరమని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే...ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందనే తేదీపై స్పష్టత తీసుకోవాలని చెప్పారు. ఆ తేదీకి అనుగుణంగా దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 5వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 17 సంస్థల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఐ అండ్ సీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో మిగతా 2 లో

## ఒంటిమిట్టలో...
# సందడి...

### నేడు రామయ్య కళ్యాణం



**కడప, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. అయితే, నేడు ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో మిగతా 2 లో

## జగన్ ను సైకో, రౌడీ....
# అంటున్నారు
### : అంబటి రాంబాబు

పులివెందుల ఎమ్మెల్యే అని జగన్ ను కించపరుస్తున్నారు: అంబటి రాంబాబు
జగన్ కు సరైన సెక్యూరిటీ ఇవ్వడం లేదని ఆగ్రహం



**అమరావతి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** టీడీపీ నేతలపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ ను సైకో, రౌడీ అంటున్నారని మండిపడ్డారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో హత్యలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కోర్టుకు వెళితే తప్ప కేసులు నమోదు చేయడం లేదని అన్నారు. కేసులు నమోదు చేయాలని తాను అడిగితే... తనపైనే కేసులు పెట్టారని మిగతా 2 లో

## లిక్కర్ మాఫియాను...
# వదిలి పెట్టమ్..

### ఏపీలో ఢిల్లీకి మించిన లిక్కర్ స్కామ్..
### జగన్.. ఆ మాటలేంటి.. మండిపడ్డ మంత్రి..

**అనంతపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్ర ప్రదేశ్ లో ఢిల్లీ కి మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని... ఈ కేసు లో బాధ్యులు ఎవరూ తప్పించుకోలేరని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ పూర్తి స్థాయిలో దర్యాప్తు మిగతా 2 లో



# వదిలిపెట్టను

### న్యాయం జరిగేవరకు పోరాటం
### కీలక దశకు మంత్రి లోకేష్ కేసు..

**విశాఖ, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** 'సాక్షి' దినపత్రిక లో ఉద్దేశపూర్వకంగా రాసిన తప్పుడు కథనం పై రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ న్యాయపరంగా పోరాడుతున్నారు. ఈ కేసులో గురువారం ఉదయం 10 గంటలకు విశాఖ 12వ అడిషనల్ జిల్లా కోర్టులో క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. దీనికి లోకేష్ హాజరవుతున్నారు. ఇప్పటికే ఒకసారి క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. ఈసారి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి కానుండడంతో ఈ కేసు కీలక దశకు చేరనుంది. మంత్రి లోకేష్ తరఫున సీనియర్ న్యాయవాది కోటేశ్వరరావు, ఇతర న్యాయవాదులు హాజరవుతారు. 2019 అక్టోబర్ 22న 'చినబాబు చిరుతిండి.. రూ. 25 లక్షలండి' అనే శీర్షికతో సాక్షి దనపత్రికలో ఓ కథనం ప్రచురించారు. ఈ కథనం పూర్తిగా అవాస్తవాలతో ఉందని, ఉద్దేశపూర్వకంగా తన ప్రతిష్టను మంటకలపాలనే దురుద్దేశంతోనే ప్రచురించారంటూ సాక్షి దినపత్రికకు మంత్రి మిగతా 2 లో



## హామీల అమలు, పాలనలో చంద్రబాబు పూర్తిగా...
# విఫలమయ్యారు



పోలీసులపై జగన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..!
పోలీసులను ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందన్న జగన్
ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈరోజు వైసీపీ నేతలతో జగన్ భేటీ
ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

**అమరావతి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత ఇటీవల పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వచ్చేసారి తాము అధికారంలోకి మిగతా 2 లో

## జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా...
# జగన్ మాట్లాడారు

పోలీసుల బట్టలు ఊడదీస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి
పోలీసు వ్యవస్థలో 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని వ్యాఖ్య

**అమరావతి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి పర్యటనలో పోలీసులపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసుల అధికారుల సంఘం కూడా తప్పుబట్టింది. జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. మరోవైపు మిగతా 2 లో



# సంపాదకీయం

## భారత్-అమెరికా కొత్త ఫార్ములా

టారిఫ్స్.. ప్రపంచ వ్యాప్తంగా కల్లోలం సృష్టిస్తున్న వన్ అండ్ ఓన్లీ వర్డ్ ఇది. ట్రంప్ యాక్షన్‌కు చైనా వంటి దేశాలు ప్రతీకారానికి దిగడం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ఈ వాణిజ్య యుద్ధం.. ఎక్కడ ఆర్థిక మాంద్యంగా మారుతుందో అన్న ఆందోళనలే చాలా దేశాల్లో కనిపిస్తున్నాయి. మరి డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌పై భారత్ రియాక్షన్ ఏంటి?.. చైనా చేసినట్టు ప్రతీకార పన్నులకు దిగుతుందా? లేక ట్రంప్‌కు తలవంచి సర్దుకుపోతుందా? అంటే ఈ రెండూ కాదు.. అంతకుమించిన ఫార్ములాను తెరపైకి తెచ్చింది. ఆ ఫార్ములా కనుక వర్క్‌ఔట్ అయితే ట్రంప్ టారిఫ్స్ ప్రభావం మన దేశంపై ఉండకపోగా.. వాణిజ్యంలో సరికొత్త లక్ష్యాలను చేరుకోవడం ఈజీ అవుతుంది. పైగా ఆ ఫార్ములాను జైశంకర్ హ్యాండిల్ చేస్తున్నారు. కాబట్టి ఫెయిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉండకపోవచ్చు. ఇంతకూ, ట్రంప్ టారిఫ్స్ టెర్రర్ పుట్టిస్తున్న వేళ.. భారత్-అమెరికా అమలు చేయబోతున్న ఫార్ములా ఏంటి 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దండెత్తింది. అప్పుడు ప్రపంచం రెండుగా చీలింది. ఉక్రెయిన్, రష్యాలో ఎవరు ఎవరివైపు అనే ప్రశ్న తలెత్తింది. కొన్నిదేశాలు ఉక్రెయిన్ వైపు నిలిస్తే.. మరి కొన్ని దేశాలు రష్యా వైపు నిలబడ్డాయి. భారత్ మాత్రం ఎవరివైపూ నిలబడలేదు. తన సిద్ధాంతం శాంతి మాత్రమే అని తేల్చి చెప్పింది. కీవ్‌వైపు నిలవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెచ్చినా డోంట్ కేర్ అంటూ..అదే మాటపై నిలబడింది. మొదట్లో భారత్ ధైర్యం ఏంటో ప్రపంచ దేశాలకు అర్థం కాలేదు. ఆ తర్వాత మాత్రం భారత్ నిర్ణయమే భేష్ అని ప్రపంచమే అంగీకరించింది. తొందర పడి ఏదో ఒక నిర్ణయం తీసు కుని, గుడ్డిగా ఎవరో ఒకరి పక్షాన నిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రపంచానికి అర్థమైంది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్స్ విషయంలో కూడా భారత్ అంతే కూల్‌గా వ్యవహరిస్తోంది. 26శాతం టారిఫ్స్ ప్రకటించగానే తొందరపడి ప్రతీకార పన్నులు ప్రకటించలేదు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిం చింది. ఇప్పుడు ఆ మార్గాలే భారత్‌ను బెటర్ పొజిషన్‌లో నిలబెట్టబోతున్నాయి.ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ చేస్తున్న భిన్నమైన ఆలోచనలకు సాక్ష్యమే ఈ ట్వీట్. అగ్రరాజ్యంపై పరస్పర సుంకాలకు బదులుగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై మోడీ సర్కార్ దృష్టిసారించింది. దీనిపై ఇరుదేశాల విదేశాంగ మంత్రులు జైశంకర్, మార్కో రూబియో ఫోన్‌లో కీలక చర్చలు జరిపారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి త్వరగా ఆమోదం తెలపాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి. ఈ విషయాన్నే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సోషల్ మీడియాలో వెల్లడించారు. “అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో ఫోన్‌లో మాట్లాడా. ఇండో-పసిఫిక్, భారత ఉపఖండం, యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా, కరేబి యన్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చలు సాగించాం. భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ఏకాభిప్రాయానికి వచ్చాం. దీనిపై మరిన్ని సంప్రదింపులు కొనసాగించేందుకు ఎదురుచూస్తున్నాం అని జైశంకర్ రాసుకొచ్చారు.అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పూర్తయితే ట్రంప్ టారిఫ్స్.. మనకు వరంగా మారే అవకాశాలే అధికంగా ఉంటాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అంటే.. రెండు దేశాలు పరస్పర అంగీకారంతో దిగుమతులు, ఎగుమతులపై సుంకాలను తగ్గించే డీల్. దీని వల్ల వాణిజ్యానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. వివరంగా చెప్పాలంటే.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే, రెండువైపులా చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిపోతాయి, లేదంటే రద్దు అవుతాయి. కొన్ని ప్రత్యేక ఉత్పత్తులపై మాత్రమే సుంకాలు కొనసాగొచ్చు. దీని వల్ల భారత్, అమెరికా టారిఫ్ వార్ సమస్య పరిష్కారమవుతుంది. ఇకపై అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులు చౌకగా లభిస్తాయి. అదే విధంగా, భారత్ నుంచి అగ్రరాజ్యానికి ఎగుమతి చేసే ఉత్పత్తులు, సేవలు కూడా మరింత పోటీ ధరలతో అందుబాటులోకి వస్తాయి. దీని వలన భారతీయ తయారీ రంగం, సేవా రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశముంది. ఇప్పటికే మన దేశం.. ఆస్ట్రేలియా, మారిషస్, యూఏఈ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇక బ్రిటన్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఇజ్రాయెల్‌తో కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ దేశాల సంగతెలా ఉన్నా.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫైనల్ అయితే.. అది భారత్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంట్ అవుతుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. అందుకు చాలా బలమైన కారణాలున్నాయి.చైనా, యూరోపియన్ యూనియన్‌పై అమెరికా ఆర్థిక యుద్ధం చేస్తే, ఆ పరిణామం భారత్‌కు వరంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ ట్రేడ్ వార్ బడా సంస్థలు భారత్‌కు వచ్చేలా చేస్తుంది. చైనా ఆల్రెడీ.. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధంలో ఉంది. అటు యూరోపియన్ యూనియన్ కూడా చైనాకు ప్రత్యామ్నాయం కోసం భారత్‌తోనే సంప్రదింపులు చేస్తోంది. ఈ పరిణామాలు మన దేశ వాణిజ్యానికి కలిసొచ్చే అంశాలే. చైనాను మరిన్ని కష్టాల్లోకి నెట్టేయబోతోంది కూడా ఈ పరిణామాలే. ఓవరాల్‌గా ఒక్కటి మాత్రం నిజం.. సంక్షోభాలు ఎదురైనప్పుడు తొందరపాటు చర్యలతోకాక.. సామరస్యంగా నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు పాజిటివ్‌గా వస్తాయని భారత్ మరోసారి ప్రపంచానికి చాటబోతోంది.

# లిక్కర్ మాఫియాను...

చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మంచి మద్యం పాలసీ అమలు చేస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో లక్ష కోట్లు నాన్ డిజిటల్ పేమెంట్స్ జరిగాయని... ఇప్పుడు 52 శాతం డిజిటల్ పేమెంట్స్ ఉన్నాయని, ఏపీ బార్డర్స్‌లో మద్యం విక్రయాలు బాగా పెరిగాయన్నారు. దీని వలన రాష్ట్రానికి ఆదాయం భారీగా పెరిగిందని మంత్రి తెలిపారు. బెల్టు షాపుల మీద ఉక్కు పాదం మోపుతున్నామని, బెల్టు షాపు అనుబంధంగా ఉన్న షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, హత్యలు, అక్రమ కేసులతో రెచ్చిపోయారని, 44 రోజుల పాటు తాను కూడా రాజమండ్రి జైల్లో ఉన్నానని చెప్పారు. జగన్ పాపిరెడ్డిపల్లిలో పోలీసుల్ని బట్టలూడదీస్తానంటూ వ్యాఖ్యలు చేశారని, టీడీపీ నేతల్ని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని అన్నారు. జగన్ పోలీసుల ప్రతిష్టను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, వాళ్లు అధికారంలోకి వస్తే తలలు తీస్తామని ఓ మాజీ మంత్రి (కారుమూరి నాగేశ్వరరావు) అంటున్నారని, ఖచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

**లిక్కర్ మాఫియాను వదిలిపెట్టం.. :**

గత ఐదేళ్ల కాలంలో జగన్ జమానాలో సాగిన లిక్కర్ మాఫియా కేసులో ఎవరినీ వదలి పట్టేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మద్యంలో జరిగిన అవినీతి అక్రమాలను ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ.లక్ష కోట్లు లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్.. మద్యం వ్యాపారాన్ని చేతుల్లోకి తీసుకున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆరు రాష్ట్రాల్లో మద్యం పాలసీని అధ్యయనం చేసి, నూతన విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**జగన్.. ఆ మాటలేంటి.. మండిపడ్డ మంత్రి.. :**

తిరుపతి: పోలీసులను బట్టలూడదీసి కొడతానని వైసీపీ అధినేత జగన్ బెదిరించడం చూస్తే అతనిపై క్రిమినల్ కేసు పెట్టాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అధికారులను భయపెట్టేలా మాటలేంటంటూ మండిపడ్డారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఆయన.. ఇప్పుడు అదే పోలీసులు రక్షణగా వస్తే వారిని అవమానపరిచేలా మాట్లాడటం మంచిది కాదన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తే జగన్ బయటకు వచ్చేఆరు కాదన్నారు. వైసీపీ హయాంలో ఏ చిన్న కార్యక్రమం చేయాలన్నా తమను హౌస్ అరెస్టులు చేసేవారని గుర్తుచేశారు. ఇప్పుడలా చేయడం లేదన్నారు. వైసీపీలో జరిగిన అక్రమాలపై లోతైన విచారణ జరుగుతోందని, అందుకే ఆలస్యం కావచ్చేమోగానీ ఎవరూ తప్పించుకోలేరన్నారు. కేసుల్లో ఉన్నవారు ముందుగానే బెయిల్‌కోసం ప్రయత్నిస్తున్నారంటే వారి ప్రమేయం ఉంటుందన్న అనుమానం కలుగుతోందన్నారు. అనంతపురం జిల్లాలో ఒక కుటంబ తగాదాల్లో చనిపోయిన వ్యక్తిని శవ రాజకీయం చేశారని విమర్శించారు. ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకూడదని కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే ఢిల్లీకి వెళ్లి ఏపీలో శాంతిభద్రతలు లేవని నానా యాగీ చేసిన జగన్.. ఇప్పుడు శవరాజకీయాలు ఎత్తుకున్నారని విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఏపీ రెండోస్థానంలో నిలవడం చంద్రబాబు పనితీరుకు నిదర్శనమన్నారు. వైసీసీ పాలనలో జీడీపీ పూర్తిగా పడిపోతే దానిని పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నరసింహ యాదవ్, సుగుణమ్మ, శాప్ చైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, రుద్రకోటి సదాశివం, మహేష్ యాదవ్, మన్నెం శ్రీనివాసులు, కృష్ణ యాదవ్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దశల వారీగా ప్రాజెక్టు పురోగతిని...

పెట్టుబడులు వస్తున్నాయి. తాజా ప్రతిపాదనలతో రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటివరకు ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి... ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనేది వివరణాత్మకంగా తదుపరి ఎస్ఐపిబి సమావేశంలో రిపోర్ట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగం ఇచ్చిందనే వివరాలతో పోర్టల్ కూడా రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఐటీ అండ్ హెఆర్డీ మినిస్టర్ లోకేష్... ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూమి కేటాయింపులు జరిపేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. భూములు తక్కువ ధరకు ఇవ్వడం ద్వారా మరిన్ని ఐటీ కంపెనీలను ఆకట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అందుకుతగ్గట్టు ఐటీ పాలసీని సవరించి తీసుకురావాల్సిందిగా సూచించారు.

**ఇప్పటివరకు రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు :**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన 5 ఎస్ఐపీబీ సమావేశాల్లో 57 సంస్థలకు సంబంధించి రూ.4,71,379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపగా, మొత్తం 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించగా, కూటమి ప్రభుత్వం వచ్చాక 5 ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించడం విశేషం.

5వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :

1) మా మహామాయ ఇండస్ట్రీస్ లిమిటెడ్ : విజయనగరం జిల్లా - రూ.2,063 కోట్ల పెట్టుబడులు, 1,000 ఉద్యోగాలు
2) ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ : ఎంపీ సెజ్, నాయుడుపేట - రూ.4,200 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు
3) ఎల్జీ వెండర్స్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ. 839 కోట్ల పెట్టుబడులు, 692 మందికి ఉద్యోగాలు.
4) ప్రొటీరియల్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా %-% రూ. 1,055 కోట్ల పెట్టుబడులు, 515 ఉద్యోగాలు
5) స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రూ.459 కోట్ల పెట్టుబడులు, 559 ఉద్యోగాలు
6) పెట్రా సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీ సత్యసాయి జిల్లా %-% రూ.585 కోట్ల పెట్టుబడులు, 477 ఉద్యోగాలు
7) డిక్సాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా, కడప జిల్లాలు
8) అవిశా ఫుడ్స్ అడ్ ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కృష్ణా జిల్లా %-% రూ.500 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు
9) రామ్కో సిమెంట్స్ : నంద్యాల జిల్లా %-% రూ.478 కోట్ల పెట్టుబడులు, 550 ఉద్యోగాలు
10) హెచ్ఎఫ్‌సీఎల్ %డ% ఎంఎండబ్ల్యుఎల్ : శ్రీ సత్యసాయి జిల్లా %-% రూ.1,198 కోట్లు, 870 ఉద్యోగాలు
11) టాప్‌స్టోన్ మెటల్స్, అలాయ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీకాకుళం జిల్లా %-% రూ. 32 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు
12) టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ : విశాఖపట్నం %-% రూ.1,370 కోట్ల పెట్టుబడులు, 12,000 ఉద్యోగాలు
13) ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం %-% రూ.5,728 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు
14) జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ : కర్నూలు జిల్లా, 88 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్, రూ. 660 కోట్ల పెట్టుబడులు, 110 మందికి ఉద్యోగాలు
15) రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం జిల్లా, 540 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్, రూ.3,000 కోట్ల పెట్టుబడులు, 1,860 ఉద్యోగాలు
16) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా, 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.2,450 కోట్ల పెట్టుబడులు, 2,400 ఉద్యోగాలు
17) చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీ సత్యసాయి జిల్లా, 2,000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.7,000 కోట్ల పెట్టుబడులు, 6,900 ఉద్యోగాలు

# హెచ్‌సీయూ భూములపై అప్పు ఇప్పించిన బ్రోకర్‌కు...

కాంగ్రెస్ ప్రభుత్వం. ఇంకా దుర్మార్గం ఏంటంటే.. ఈ అప్పు ఇప్పించడానికి బ్రోకర్‌గా వ్యవహరించిన వ్యక్తికి రూ. 169 కోట్ల 83 లక్షల అంటే సుమారుగా 170 కోట్లు బ్రోకర్ ఫీజు ఇప్పించారు. నేనేదో ఉట్టిగా చెప్పడం లేదు. నేను అసెంబ్లీలో వేసిన ప్రశ్నకు.. రాతపూర్వకంగా ప్రభుత్వం నుంచి వచ్చిన సమాధానం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు ఆ భూమిని తెగనమ్మి ఇంకో 40 వేల కోట్లు తేవాలని ప్రయత్నం చేస్తుండు. నియమ నిబంధల్ని ఉల్లంఘిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎలాంటి చర్యలు, పనులు చేపట్టొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా ఇది టీజీఐఐసీకి చెందినవే అని బోర్డులు పెట్టారు. ఇది సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘించడమే అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు అంటే కూడా భయం లేకుండా పోతున్నది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో కొత్త సెక్రటేరియెట్‌ను కట్టాలని నిర్ణయం తీసుకుంటే, పదో ఇరవయ్యో చెట్లను నరుకుతున్నారని గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేశారు రేవంత్ రెడ్డి. హైకోర్టు, సుప్రీంకోర్టులో కూడా కేసు వేశారు. ఇవాళ మీరేం చేస్తున్నారు రేవంత్ రెడ్డి గారూ? వందల ఎకరాల్లో లక్షల కొద్దీ చెట్లు కొడుతున్న సీఎం గారిపై, సీఎస్ గారిపై, పోలీసు అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రశ్నించిన పాపానికి వారిని జైల్లో పెట్టారు, పది రోజులుగా వాళ్లు జైల్లో ఉన్నారు. దీనికి బాధ్యత హోం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిదే. వాళ్లను విడుదల చేయమని ఉప ముఖ్యమంత్రి చెబుతారు ఎందుకో మరి? ప్రభుత్వం చేయాల్సిన పనిని విద్యార్థులు చేస్తే అరెస్టు చేసి, జైల్లో పెడతారా? ప్రభుత్వం అన్ని చట్టాలనూ ఉల్లంఘిస్తున్నది. ఈ విషయాలన్నింటినీ మేం కమిటీకి నివేదించాం అని హరీశ్‌రావు తెలిపారు. డీజీపీ గారూ సీఎం గారిపై ఏ పోస్టు పెట్టినా వారిని జైల్లో పెడుతున్నారే.. మరి ఇవాళ వేలాది చెట్లు నరికినా, జింకలను చంపినా ఎందుకు కనిపించడం లేదు. జీవ విధ్వంసం మీ కళ్లకు కనిపంచడం లేదా.. ఎందుకు కేసులు పెట్టరు? నేరం చేస్తుంటే చూస్తూ ఊరుకున్న ప్రతివారూ నేరస్తులే. అందరూ కలిసే నేరం చేశారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఆ భూములు హెచ్‌సీయూకే చెందాలని మేం కమిటీకి విన్నవించడం జరిగింది. మేం కొట్టిన వాటిలో కేవలం సుబాబుల్ చెట్లు మాత్రమే ఉన్నాయని అటవీ అధికారులు చెబుతున్నారు. సుబాబులే కాదు.. సుగంధ పరిమళాలిచ్చే శాండల్ వుడ్ చెట్లు కూడా ఉన్నాయి. అనేక ఔషధ మొక్కలున్నాయి. ఈ భూముల్లో చెరువు కూడా ఉన్నది. హెచ్‌సీయూ భూముల్లో చెట్ల నరికివేతతో ఏడు చట్టాలను సీఎం రేవంత్ దుర్వినియోగం చేశారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆరుగంటల్లో హట్సుషిమా రైల్వే స్టేషన్ నిర్మాణం

టోక్యో : టెక్నాలజీ విషయంలో జపాన్‌ను మించిన దేశం లేదంటే అతిశయోక్తి కాదు. వాళ్లు చేసే ప్రతి పని ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తుంది. తాజాగా జపాన్ మరో సంచలనానికి తెరతీసింది. కేవలం ఆరు గంటల్లో హట్సుషిమా రైల్వే స్టేషన్‌ను 3ఆ ప్రింటింగ్‌తో నిర్మించి అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇది కలలో కూడా ఊహించలేని విషయం.. కానీ జపాన్ దీన్ని నిజం చేసి చూపించిందిజపాన్‌లోని వకాయామా ప్రాంతంలోని అరిడా నగరంలో ఉన్న హట్సుషిమా స్టేషన్ ఈ అద్భుతానికి వేదికగా మారింది. 1948లో నిర్మించిన ఒక చిన్నపాటి చెక్క స్టేషన్ ఇది. ప్రతిరోజూ దాదాపు 530 మంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగిస్తుంటారు. కాలం గడుస్తున్న కొద్దీ స్టేషన్ పాతబడిపోవడంతో, దాని స్థానంలో కొత్త స్టేషన్‌ను నిర్మించాలని వెస్ట్ జపాన్ రైల్వే నిర్ణయించింది.ఈ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే బాధ్యతను సావతీవనిటతిలీ అనే వినూత్న నిర్మాణ సంస్థకు అప్పగించారు. సమయం చాలా తక్కువగా ఉండటంతో, సావతీవనిటతిలీ ఇంజనీర్లు ఒక తెలివైన ప్రణాళికను రూపొందించారు. నైరుతి క్యుషు ద్వీపంలోని ఒక ప్రత్యేక ఫ్యాక్టరీలో 3ఆ ప్రింటింగ్ టెక్నాలజీని ఉపయోగించి స్టేషన్ వివిధ భాగాలను ముందుగానే తయారు చేశారు. ఈ భాగాలకు కాంక్రీట్ పూతలను కూడా అందించారు. ఇలా అన్ని భాగాలను సిద్ధం చేయడానికి దాదాపు వారం రోజుల సమయం పట్టింది.ఆ తర్వాత, మార్చి 24న ఈ భారీ భాగాలన్నింటినీ లారీలపై దాదాపు 500 మైళ్ల దూరం రవాణా చేసి హట్సుషిమా స్టేషన్‌కు చేర్చారు. రాత్రిపూట రైళ్ల రాకపోకలు ఉండవనే విషయాన్ని తెలివిగా ఉపయోగించుకున్నారు. చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరిన వెంటనే, అంటే రాత్రి 11:57 గంటలకు నిర్మాణ పనులు మొదలుపెట్టారు. అబ్బురం కలిగించే విషయం ఏమిటంటే, కేవలం ఆరు గంటల కంటే తక్కువ సమయంలో అంటే తెల్లవారుజామున 5:45 గంటలకు మొదటి రైలు వచ్చే సమయానికి ఒక కొత్త, మెరిసే రైల్వే స్టేషన్ సిద్ధమైపోయింది. అయితే, టికెట్ మెషిన్‌లు, ట్రాన్స్‌పోర్టేషన్ కార్డ్ రీడర్‌లను అమర్చడం వంటి కొన్ని చిన్న పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. వెస్ట్ జపాన్ రైల్వే అధికారులు తెలిపిన ప్రకారం, జూలై నాటికి ఈ స్టేషన్ కోసం ఒక కొత్త భవనాన్ని కూడా నిర్మించనున్నారు. ఇంత తక్కువ సమయంలో, ఇంతటి అద్భుతమైన నిర్మాణం కేవలం జపాన్ వంటి టెక్నాలజీ దిగ్గజానికి మాత్రమే సాధ్యమవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఒంటిమిట్టలో...

పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు సిద్ధం చేశారు..ఇక, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. రేపు ఒంటిమిట్ట కోదండ రామాలయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు ఏపీ సీఎం.. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని టీటీడీ గెస్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు..కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది.

# జగన్ ను సైకో, రౌడీ....

ఎద్దేవా చేశారు. కొంతమంది పోలీసు అధికారులకు కూటమి ప్రభుత్వం పోస్టింగ్ లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకోలేదని... 'చీటర్' అనే బిరుదు ఆయనకు సరిపోతుంది అన్నారు. జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అని హోం మంత్రి అనిత కించపరుస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. 11 సీట్లు ఉన్న జగన్ కు 1 ప్లస్ 1 సెక్యూరిటీ ఇస్తామని అంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉందని తెలిపారు. జగన్ హెలికాప్టర్ వద్దకు వచ్చిన వందలాది మంది మీ వాళ్లు కాదా? అని ప్రశ్నించారు. జగన్ కు సరైన సెక్యూరిటీ ఇవ్వడం లేదని అన్నారు.

# జిల్లా ఎస్పీ మహిళ అనే ....

వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. నాలుగో సింహంగా పరిగణించే పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆమె అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో దాదాపు 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని చెప్పారు. పోలీసులందరినీ కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పోలీసు వ్యవస్థకి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# హామీల అమలు, పాలనలో...



వచ్చిన తర్వాత పోలీసుల బట్టలూడదీస్తామని అన్నారు. ఇప్పుడు మరోసారి జగన్ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని ఆరోపించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జగన్ వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి అన్నీ వర్గాల వారిని మోసం చేశారని దుయ్యబట్టారు. హామీల అమలు, పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా హామీల అమలు జరగలేదని మండిపడ్డారు. టీడీపీ నేతలు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన కొనసాగుతోందని జగన్ ఫైర్ అయ్యారు.

# వదిలిపెట్టను



లోకేష్ రిజిస్టర్ నోటీసు పంపించారు. అయితే అటునుంచి ఎలాంటి వివరణ రాలేదు. తాము రాసిన కథనం ఆధారాలతోనే రాశామని, ఇందులో అసత్యమేమీలేదని నిరూపించే వివరణ ఏదీ రాలేదు. తాను పంపిన నోటీసులకు స్పందించకపోవడంతో మంత్రి లోకేష్ తన న్యాయవాదులతో పరువు నష్టం దావా వేశారు. ఈ కథనంలో చెప్పినట్లుగా ఆ రోజుల్లో తాను అసలు విశాఖలో లేనని కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఆహ్వానం మేరకు వచ్చే అతిథులకు చేసిన మర్యాదల ఖర్చును తనకు అంటగడుతూ.. తన ప్రతిష్టను మసకబార్చేందుకు చేసిన కుట్ర ఇది అని.. దీనిపై విచారించి న్యాయం చేయాలని కోర్టును కోరారు. ఈ కేసుకు సంబంధించి గురువారం క్రాస్ ఎగ్జామినేషన్ జరిగనుంది. అది ఎక్కువ సేపు పట్టే అవకాశాలు తక్కువే. ఆ తర్వాత ఏంటి.. తీర్పు ఎలా ఉంటుంది.. తీర్పు ఎవరిపై ఉంటుంది.. ఒక వేళ తీర్పు లోకేష్‌వైపు ఉంటే.. సాక్షి పత్రిక యాజమాన్యాన్ని పరువు నష్టం పరిహారం కింద డబ్బులు చెల్లించమని ఆదేశిస్తారా.. ఇలా ఈ కేసు తీర్పుపై రాజకీయంగా ఆసక్తి నెలకొంది.కాగా రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి విశాఖపట్నం వచ్చారు. రాత్రి 7.45 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న ఆయన రోడ్డు మార్గంలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడే రాత్రి బస చేశారు. గురువారం ఉదయం 10.15 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి జిల్లా కోర్టుకు వెళతారు. తనపై తప్పుడు కథనం ప్రచురించిందని 'సాక్షి' దినపత్రికపై ఆయన గతంలో పరువు నష్టం దావా వేశారు. ఆ కేసు విచారణకు ఆయన హాజరుకానున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు కోర్టు నుంచి బయలుదేరి విమానాశ్రయానికి చేరుకుని విజయవాడకు వస్తారు.

### మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన.....
## మాజీ ఎమ్మెల్యే చింతల



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 10: అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి చేపడుతున్న చర్యలు వైఎస్ఆర్సిపి తో పాటు అనుబంధ సంఘాల నూతన కమిటీల నియామకం, పై మాజీ మంత్రితో చర్చించినట్టు మాజీ ఎమ్మెల్యే తెలిపారు మాజీ మంత్రి పూర్తి స్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

## ఇంటి స్థల ఆక్రమణ పై విచారణ



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: అన్నమయ్య జిల్లా పీలేరు మండలం జాండ్ల పంచాయితీ నల్లగుట్టపల్లె తండాకు చెందిన పార్వతమ్మ ఇంటి ముందర దారి ఆక్రమణ పై గురువారం పీలేరు తాసిల్దార్ భీమేశ్వర రావు విచారణచేపట్టారు. గ్రామానికిచేరుకు ని వివాదాస్పదస్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో నాలుగు సెంట్లు భూమిని స్థిరనివా సానికి ప్రభుత్వఅధికారులు పట్టా ఇచ్చార ని బాధితురాలు పార్వతమ్మ తాసిల్దార్ కు వివరించారు. స్పందించిన తహసిల్దార్ ఇరు వర్గాలను పిలిపించి మాట్లాడారు. గ్రామస మస్య కనుక ఒకరి కొకరు సమన్వయం చేసుకొని పరిష్కరిం చుకోవాలనీ ఆయన సూచించారు. పూర్తిస్థాయిలో విచారణ జరి పి ఇరువురులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎస్టీ కుటుంబాల ఇండ్లకు దారి సౌకర్యం కల్పిస్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ పర్సనల్ లో తాసిల్దారు వంట వీఆర్వో హేమంత్ నాయక్ సర్వేర్ మహేష్ రెవిన్యూ సిబ్బంది బాధితులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా దుర్యోధన వధ ఘట్టం



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 10: పులిచెర్ల మండలం కల్లూరు–పులిచెర్ల రోడ్డు సచివాలయం -3 దగ్గర ద్రౌపతి ధర్మ రాజుల స్వామి మహాభారత యజ్ఞంలో 18 రోజులు మహాభారత యజ్ఞం ఘట్టం నిర్వహించారు. మహాభారత యజ్ఞం ఘట్టంలో భాగంగా దుర్యోధన వధ ఘట్టం అట్టహాసం గా నిర్వహించారు. ఉదయం ఆలయంలో అర్చకులు ప్రత్యేక అభిషేకాలు ,అర్చనలు చేపట్టే భక్తులకు సర్వదర్శనం కల్పించారు. మధ్యాహ్నం భాగవతారిణి సీతాలక్ష్మి హరి కథ దాసు హరికథ కనులకు కట్టినట్లు దుర్యోధన వద పట్టాభిషేకం ఘటాన్ని భక్తు లకు కనువిందు కలిగించేలా ఆలపించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రదర్శించారు. దుర్యోధనుడు,భీమశేనుడు గంగా మడుగు నుంచి తీసుకొచ్చి ఘట్టం చూపర్లకు అలరిం చే విధంగా ఆకట్టుకుంది. దుర్యోధన పాత్రు డు ఆలపించిన పద్యాలు పలువురిని కంట తడి పెట్టించాయి. దుర్యోధన ఘట్టానికి ఉభయదారులు జూపల్లి వారి పల్లి వాస్తవ్యులు జూపల్లి నాగరాజ కుటుంబ సభ్యు లు వ్యవహరించారు. దుర్యోధన ఘట్టానికి జనం తండోపతండాలుగా విచ్చేసి దుర్యోధ న ఘట్టాన్ని ఆలపించారు. మహాభారత యజ్ఞంలో దుర్యోధన వధ రోజు భక్తులకు దేశి రెడ్డి గారి పల్లెకు వాస్తవ్యులు గోటూరి అమర్నాథరెడ్డి,లక్ష్మీ దేవమ్మ (గోశాల)వారు భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహిం చారు. మహాభారత యజ్ఞం ఉత్సవాలలో భారత కమిటీ ఎంతో సహాయ సహకారాలు అందించి కార్యక్రమాలు నిర్వహించారు.

### బిజెపి నాయకుల ఆధ్వర్యంలో.....
## గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: గావ్ చలో బస్తీచలో ఈ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లి సమీపాన ఉన్నటు వంటి యానాది కాలనీలో మండల అధ్యక్షులు బోడు రెడ్డి, అశోక రెడ్డి, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది అక్కడ ఉన్నటువంటి స్థానికులు వారి కష్టాలను అడిగి తెలుసుకు ని మేమున్నాం మీ కష్టాలను మేం నెరవేరు స్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ బోడు రెడ్డి హనుమంత రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్ రాజు, కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి ఎస్టీ మోక్ష మండల అధ్యక్షులు శేఖర్, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ .....
# 13వ ఎడిషన్ ఘనంగా ప్రారంభం
### పిఇఎస్ వైద్య కళాశాలలో వార్షిక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: పిఇఎస్ వైద్యకళాశాల (పిఇఎస్ ఐ ఎం ఎస్ఆర్ ),కుప్పం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక మైన డాక్టర్స్ ప్రీమియర్ లీగ్(డిపిఎల్) ..... 13 వ ఎడిషన్ టోర్నమెంట్ ఏప్రిల్ 10,వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు పిఇఎస్ ఐ ఎంఎస్ఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారం భించారు. ఈ కార్యక్రమాన్ని డీన్, ప్రిన్సిపాల్ డా. హెచ్ ఆర్ కృష్ణ రావు ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడు తూ,వైద్య విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది మధ్య ఐక్యత, ఆరోగ్యవంత మైన పోటీ మరియు స్నేహబంధాన్ని పెంపొందిం చేలా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందన లభించగా, వివిధ కోర్సుల విద్యార్థులు,అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లను ఉత్సాహ పరిచారు. వారి ప్రోత్సాహక నినాదాలతో గ్రౌండ్ వాతావరణం ఉల్లాసం గా మారింది. ఈ సారి పోటీలో రెండు పూల్‌లలో 10 జట్లు పాల్గొంటున్నాయి: పూల్–%ూ% భరత్'స్ ఫైర్హాక్స్,గణేష్'స్ గ్లాడి యేటర్స్ తరుణ్' స్ లెజెండ్స్ సంతోష్'స్ సన్‌రైజర్స్ జయ కృష్ణ'స్ రాకర్స్,పూల్–B ప్రవీణ్'స్ ఛాలెంజర్స్ పురుషోత్తమ్'స్ పాంథర్స్ తేజస్ XI చరణ్'స్ సూపర్ కింగ్స్ అభయ్'స్ టస్కర్స్ ఈ కార్యక్రమాన్ని డా. హెచ్.ఆర్.కృష్ణ రావు,డా.శశి భూషణ్, డా. కల్యాణ్,డా.భరత్,డా.సంతోష్, ఆధ్వర్యం లోని నిర్వాహక బృందం విజయవంతంగా నిర్వహించింది. ఈ టోర్నమెంట్‌లో ఆటగా ళు తమ ప్రతిభను చాటడంతో పాటు, పిఇ ఎస్ ఐ ఎంఎస్ఆర్ కుటుంబ సభ్యులంతా కలిసి ఈ క్రీడా పండుగను మరింత వైభవం గా మార్చారు. ఆటలో విజయానికంటే బంధుత్వం,ఐక్యత ముఖ్యమని ఈ టోర్నీ చూపిస్తోంది.

### 14 న చిత్తూరు జిల్లా .....
## సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు ...

రామకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10:(డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాల,కుప్పం నియోజకవర్గం రామకుప్పం లో ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 10 గంటల కు చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ బాలురు మరియు బాలికలకు షూటింగ్ బాల్ జట్లు ఎంపిక చేయనున్నట్లు షూటింగ్ బాల్ జిల్లా చైర్మన్ మహేశ్, ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ లోకానాధం, సెక్రటరీ వేణు గోపాల్, జాయింట్ సెక్రటరీ జబిర్, స్వాతి, సభ్యులు వేణు, సబితా తెలిపారు. ఎంపి కైన జట్లను ఏప్రిల్ 26 & 27 తేదీలో మదనపల్లి లో జరగబోయే అంతర్ జిల్లా పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కు వచ్చు క్రీడాకారులు 01.04.2008 తరువాత పుట్టిన వారు అయి ఉండాలి,ఎంపికకు వచ్చు క్రీడా కారులు ఆధార్ తప్పక తీసుకురావాలి అని వివరాలకు 6301831236, 9618330565 ను సంప్రదించాలని తెలియజేశారు.



## గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ యువతకు అండగా ఉంటా..
### ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడుడాక్టర్ రాహుల్ -గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తా...
### త్వరలో వెదురు కుప్పం మండలానికి మినీ స్టేడియం.



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో యువతకు అండగా ఉంటా గ్రామీణ క్రీడలు ప్రోత్సహిస్తా... యువత అందరికీ తోడుం టానని ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్.. అన్నారు. గురువారం ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా డాక్టర్ రాహుల్ పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో విజయం సాధించిన పుత్తూరు ఉత్తరపు కండిగా టీంకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం క్రీడాకారులకు అభినందించారు. అనంతరం ఎల్ క్రికెట్ ఆటల్లో గెలుపు ఓటమి సహజం అందరూ కలిసి కలిసి ఉత్సాహంగా ఆట పోటీల్లో పాల్గొనాలని తెలియజేశారు. అలాగే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో క్రికెట్ వాలీబాల్ టెన్నిస్ కబడ్డీ వంటి ఆట పోటీలు నిర్వహించడానికి కృషి చేస్తా అలాగే మన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వెదురుకుప్పం మండలంలో మినీ స్టేడియం త్వరలో ఏర్పాటు చేస్తాం.. యువతకు అండగా ఉంటాం అని డాక్టర్ రాహుల్ తెలిపారు అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు మొదటి ప్రైజ్ 50 వేల రూపాయలు స్పాన్సర్ చేసిన టిడిపి యువ నాయకుడు సాఫ్ట్వేర్ బాలు ను డాక్టర్ రాహుల్ అభినం దించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ మీడియా కోఆర్డినేటర్ బాబు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వ్యక్తిగత సలహాదారుడు చంద్రశేఖర్, పిఏ లోకేష్ అనిల్ రాజు గాల్ల చిరంజీవి నరేష్ టిడిపి నాయకులు రమేష్ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి వాణిజ్య విభా గా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మధు జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు దశరాజు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవ హక్కుల ఆధ్వర్యంలో కులాంతర వివాహం.

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 10: పలమనేరు జాతీయమానవ హక్కులు, అవినీతి నిర్మూలనసంస్థ ఆధ్వర్యంలో గురువారం బంగారుపాలెం మండలం మొగిలిఈశ్వరుని దేవాలయంలో కులాంత ర వివాహం జరిపించినట్లు మానవ హక్కు ల సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి. ముని రత్నం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు గంగవరం మండలం దిగువ గొర్రెల దొడ్డి గ్రామం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నారాయణప్ప కుమారుడు మంజునాథ్, పెద్దపంజాణి మండలం శంకర్ రాయల్ పేట(మాడి) గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమార్తె శాంభవి, కులాలు వేరైనా ఒకరినొకరు ప్రేమించుకు న్నారని తెలిపారు. అబ్బాయి కుటుంబీకు లు వివాహానికి ఒప్పుకున్న, అమ్మాయి కుటుంబీకులు మాత్రం నిరాకరించడంతో ఇరువురు పెళ్లి చేసుకుందామని ఇంటి నుండి వెళ్లిపోయి బెంగళూరులో ఉన్న గొర్రె దొడ్డి గ్రామానికి చెందిన రాజేంద్రను ప్రేమికు లు ఆశ్రయించారన్నారు. అతను వీరి ప్రేమ ను ఎలాగైనా గెలిపించాలనే సంకల్పముతో జాతీయ మానవ హక్కుల సంస్థను ఆశ్ర యించారు అన్నారు. ప్రేమికులిద్దరూ మేజర్లు కాబట్టి మానవ హక్కుల నాయ కులు పలమనేర్ డి.ఎస్.పి ని సంప్రదించ గా ఆయన గంగవరం సిఐ ప్రసాద్ వద్దకు వెళ్లాలని ఆదేశించారు అన్నారు. సీఐ ప్రసాద్ ఇరువురు తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇద్దరు మేజర్లు కాబట్టి నిర్ణయాధికారం వాళ్లకే ఉందని సామరస్యంగా సర్దుబాటు చేసుకోవాలని ఇరు వర్గాలకు సూచించారన్నారు. అనం తరం మానవ హక్కుల నాయకులు చొరవ తో గురువారం ప్రేమికులకు ముందుండి వివాహాన్ని జరిపించామన్నారు. ఈ కార్య క్రమంలో మానవ హక్కుల నాయకులు, మణి,సాంబశివ,మహిళా నాయకులు సరస్వతి,చంద్రకళ,రత్నమ్మ,శ్రీనివాసులు, మురళి,గుర్రం సుబ్రహ్మణ్యం,శివ, బంధువులు పాల్గొన్నారు.



## శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళ పల్లి గ్రామంలో శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భం గా పూజాకార్య క్రమాలు జరుగుతు న్నాయి,దానిలో భాగంగా గురువారం నాటి ఉభయదాతలు కానాల జయ రామిరెడ్డి,కుటుంబసభ్యులు ఆధ్వ ర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భక్తులు గుడిధర్మకర్త ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### రాగ శ్రీ దివ్యజ్ఞాన్ స్కూల్లో....
## సైకాలజీ క్లాసులు



వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: పలమనేరు నియోజకవర్గంలోని వీకోట కీలపల్లి కొత్తూరు గ్రామంలో రాగ శ్రీ దివ్యజ్ఞాన్ పాఠశాలలో గురువారం రోజు కుప్పం పిఈ ఎస్ మెడికల్ కళాశాల సిబ్బం దిచే విద్యార్థులకు సైకాలజీ క్లాసులను ఘనంగా నిర్వ హించినారు. ఈ సందర్భంగా పి ఈ ఎస్ కళాశాల అధ్యాపకులు సిరి చందన, వారి సిబ్బంది విద్యార్థులతో సంభాషిస్తూ వారిని కొన్ని క్వశ్చన్ లు వేసి విద్యార్థుల యొక్క మేధాసత్తాను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులకు అవసర మైనటువంటి జనరల్ నాలెడ్జ్ పాయింట్లు తెలియజేస్తూ... విద్యార్థులకు సైకాలజీ గురించి గొప్పగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రఘుపతి,పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజేంద్ర,సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పి ఈ ఎస్ మెడికల్ కళాశాల అధ్యాపకులను పాఠశాల యాజమాన్యం దుశ్శాలవులతో గొప్పగా సన్మానించినారు.

### మునిసిపాలిటీ పాతపేట దోబి గాట్ లోని
### ఉబ్బమ్మ దేవాలయాల నిర్మాణం కోసం
### ఎండోమెంట్ అదికారులతో కలిసి పరిశీలించిన
## మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్,



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం,ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల



శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం సూచనల మేరకు కుప్పం మున్సిపల్ పాత పేట మునస్వామిపురం లోని శ్రీప్రసన్న ముత్తు మారెమ్మ దేవాలయం, శ్రీకుంటి గంగమ్మ దేవాలయం,దోబి గాట్ లోని ఉబ్బమ్మ దేవాలయాల నిర్మాణం కోసం ఎండోమెంట్ అధికారులతో కలిసి పరిశీలిం చిన మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, పాల్గొన్న క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జ లు,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీలోని 19వ వార్డులోని గంగమ్మ
### ఆలయ నిర్మాణం కోసం
### ఎండోమెంట్ అధికారులతో కలిసి పరిశీలించిన
## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము,



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం సూచనల మేరకు కుప్పంమున్సిపల్ 19వ వార్డు,శివాలయం 21 వ వార్డులోని ఊరి గంగమ్మ ఆలయ నిర్మాణం కోసం ఎండో మెంట్ అధికారులతో కలిసి పరిశీలించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాప్ యూనిట్ వేణు బూత్ ఇంచార్జ్ చంద్ర,జయ రామ నాయుడు రాజా జ్యోతి రాధా గిరి స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



# పీ4 పథకంతో...
# కుటుంబాల దత్తత

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలెప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# సత్యవేడు పంచాయితీ...
# తీరేదెన్నడూ...

తిరుపతి : చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట. ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసీపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట. ఆయన కనుసన్నల్లోనే సత్యవేడు నియోకజవర్గానికి సంబంధించిన పార్టీ వ్యవహారాలన్నీ కొనసాగుతున్నాయట.ఆయన ద్వారా నియోజకవర్గ పార్టీ ఇంన్చార్జి పదవి దక్కించుకునేందుకు చాలామంది స్థానిక నేతలు ఆయన వద్దకు క్యూ కడుతున్నారని తెలుస్తోంది. అయితే నియోజకవర్గంలోనూ గంగా ప్రసాద్ కు వ్యతిరేకవర్గం కూడా తయారైందట. మొన్నటి ఎన్నికల ముందు వరకు సత్యవేడు టిడిపి ఇంన్చార్జిగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే హేమలత సైతం ఇప్పుడు మళ్లీ ఇంన్చార్జి పదవిని ఆశిస్తున్నారన్న టాక్ నియోజకవర్గంలో కోడై కూస్తోందట. మొత్తం మీద సత్యవేడు నియోజకవర్గం విషయంలో ఆచితూచి వ్యవహరించాలని పార్టీ అధిష్టానం భావిస్తుండగా..లోకల్ కేడర్ మాత్రం ఈ తలనొప్పికి ఫుల్ స్టాప్ పడేదెప్పుడని ఎదురుచూస్తున్నారంట.

# కార్వేటినగరం మండలం, గంగమాంబపురం గ్రామంలో గత కొద్ది కాలంగా కొనసాగుతున్న భూ వివాదాల నేపథ్యంలో....
# జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పీ.ఎస్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు





కార్వేటినగరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 10: చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం లోని గంగమాంబపురం గ్రామంలో గత కొంత కాలంగా భూమికి సంబంధించిన వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ గురువారం రోజు స్వయంగా గ్రామాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో సందర్శించి, అక్కడి భూ వివాదానికి సంబంధించి పరిస్థితు లను సమీక్షించారు. రెవెన్యు, పోలీసు అధికారులు సిద్ధం చేసిన నివేదికలను పరిశీలించిన ఎస్పీ నివేదికల ప్రకారం న్యాయం చేస్తామని, అక్కడ ఎటు వంటి ఘర్షణలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని, జిల్లాలో ఎవరికైన భూ సమస్యలు ఉంటే సోమవారం జిల్లా పోలీసు కార్యాల యములో జరిగే ప్రజా సమస్యల ఫిర్యాదు కార్యక్రమానికి వచ్చి ఎస్పీ కి ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐ.పీ.ఎస్ ఐపీఎస్., తెలిపారు.

# పేదరిక నిర్మూలన కోసం P4 మంత్రం
## ఎక్స్ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు



శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 10: కుప్పం నియోజకవర్గం ఆర్థిక అసమానతలు తగ్గించి,సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో,కళ్ళలో సుఖసంతోషాలు వెల్లి విరుస్తాయనిమాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తెలిపారు.ఈ మేరకు గురు వారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.స్వర్ణాంధ్ర-2047విజన్లోని పది సూత్రాల్లో మొదటిది.జీరో పావర్టీ - పేదరిక రహిత సమాజం.పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపాదించిన విధానమే ఈ పీ4 మోడల్ అని పబ్లిక్-ప్రైవేట్-పీపుల్- పార్ట్నర్ షిప్. అంటే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటు గా ప్రజ లను కూడా భాగస్వా మ్యం చేయ డమే ఈ పీ4 ఉద్దేశం.దేశంలో ఇప్పటి వరకూ ప్రభుత్వం, ప్రైవేట్ భాగ స్వామ్య విధానం ఉండగా.. అందులో ప్రజలను కూడా భాగ స్వామ్యం చేయాల నేదే సీఎం చంద్రబాబునాయుడు ఆలోచన. దేశంలో సంపద సృష్టి జరుగుతున్నా అది కొందరి చేతుల్లోనే ఉండిపోతుంది.ఈ పీ4 విధానం అమలు చేస్తే అట్టడుగు వర్గాలు అభ్యున్న తికి తోడ్ప డి ఫలితంగా పేదరిక నిర్మూలన సాధ్యమ వుతుంది.దేశంలో పేద రికాన్ని నిర్మూలించాలంటే ఇదే మార్గమని జులైలో ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ సమావేశంలో చంద్రబాబునాయుడు ఈ విధానం గురించి ప్రతిపాదించారు.పేదరికం కారణంగా సమా జంలో ఏ ఒక్కరువెనుక బడకుండా రాష్ట్రం లోని పౌరులందరికీ సమాన అవకాశాలు, సామాజిక భద్రతను కల్పించడం, ఎటు వంటి లింగ బేధం లేకుం డా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం, వెనుక బడిన వర్గాల అభి వృద్ధికి అవకాశాల ను కల్పించడం,ఈ విధానం ముఖ్యఉద్దేశం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది జీవితాలు మారాయి.ఆర్థిక సంస్క రణల్లో భాగంగా నాడు తీసుకొచ్చిన పబ్లిక్ -ప్రైవేట్ - పార్టనర్షిప్ (పీ-3) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగిందని పేర్కొ న్నారు.సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు.అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానా లకు వెళ్లారు.కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటికీ మన రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేద రికంలో ఉన్నారు.విద్య,వైద్యం,పౌష్టికా హారం,తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. వీరి స్థితి గతులను మార్చేందుకు, సమా జాన్ని శక్తిమంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పీ-4 విధా నాన్ని తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యక్రమా లకు ప్రజల భాగస్వా మ్యం తోడైతేనే ప్రగ తికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపు మాపాలనే లక్ష్యం నెరవేరుతుంది.తమ శక్తియుక్తులతో, ప్రభుత్వ పాలసీతో అత్యు న్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు.. అట్ట డుగున ఉన్న 20 శాతం మందికి చేయూ తనిచ్చి,పైకి తేవాలి. 'ఎవరు ఎక్కడ స్థిర పడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఓ కుటుంబానికో,సమూహానికో,గ్రామానికో, ప్రాంతానికో చేయూత అందించి వారిజీవన ప్రమాణా లు పెంచవచ్చు.పొరుగువారికి సాయం చేయడం ద్వారానే ఆయా వ్యక్తుల విజయాలకు సార్థకత చేకూరుతుంది."నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితా లిచ్చాయి.నాడు చంద్రబాబునాయుడు గారిచ్చిన పిలుపుతో ఎన్నారైలు, పారిశ్రామి కవేత్తలు పెద్దఎత్తున ముందుకొచ్చి, అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు కూడా అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ఎన్నారైలు, పారి శ్రామికవేత్తలు ముందుకు రావాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిస్తున్నారు. అని ఆయన తెలియజేశారు.

# కొత్త డీజీపీ ఎవరు...

విజయవాడ : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాటి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఇంటర్ లో ఎంబైపీసీ...




విజయవాడ : టెన్త్ పూర్తిచేసుకొని ఇంటర్మీడియట్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి కోర్సులు ఇప్పటి వరకు ఏపీలో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థుల్లో సైన్స్, మెడిసిన్ పై ఆసక్తి ఉన్నవాళ్లు బైసీపీ గ్రూపును, గణితం, ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ గ్రూపును ఎంచుకుంటుంటారు. మ్యాథ్స్, బయాలజీ కలిపి చదవాలనుకుంటే అందుకు సంబంధించిన గ్రూపు ఎక్కువగా కాలేజీల్లో అందుబాటులో ఉండేది కాదు. దీంతో విద్యార్థులు ఎక్కువగా బైసీపీ, ఎంపీసీ గ్రూపుల్లోనే చేరుతూ ఇంటర్ తరువాత ఆ గ్రూపులకు సంబంధించిన విభాగాల్లోకి వెళ్తుంటారు. కానీ, సైన్స్ తోపాటు మ్యాథ్స్ పై ఆసక్తి ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో కొత్తగా ఎంబైసీపీ గ్రూపును అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం ఎంపీసీ చదివితే.. ఇంటర్ తర్వాత దానికి తగ్గట్టుగా ఇంజనీరింగ్ వంటి కెరీర్ అవకాశాలే ఎంచుకునే వీలుంది. బైపీసీ చదివితే వైద్యం, ఫార్మసీ వంటి రంగాలవైపు వెళ్లవచ్చు. ఎంబైపీసీ చదివితే విద్యార్థులు గణితం, జీవశాస్త్రం రెండింటిలోనూ పట్టు పెంచుకుంటే ఇంటర్ తరువాత వారికి నచ్చిన విధంగా కెరీర్ ను మల్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.ఎంబైపీసీ (మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) గ్రూపును ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు వర్తింపజేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులకు ఇంటర్ తరువాత వారికి నచ్చి విధంగా కెరీర్ అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ లో ఎంబైపీసీ గ్రూపు తీసుకోవటం ద్వారా జేఈఈ లేదా నీట్ లలో ఏదో ఒకటి.. లేదంటే రెండూ రాయొచ్చునని.. తద్వారా విద్యార్థులు ఇంటర్ తరువాత వారికి ఆసక్తికి తగ్గట్టుగా కెరీర్ మలచుకోవచ్చునని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఎన్ని కాలేజీల్లో ఈ గ్రూపును అమలు చేస్తారనేది స్పష్టత లేదని, అందుకు తగిన విధంగా ప్యాకల్టీలను సమకూర్చడం కూడా ముఖ్యమని.. లేదంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు విద్యావేత్తలను అభిప్రాయ పడుతున్నారు

# ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం

కడప : కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచిరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్ఠించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు



బోయ నాయకులైన ఒంటడు?మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036